BHARATH SAMACHAR DIGITAL

16, నవంబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

# రేపు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు 89777 16661 నంబర్‌కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను వివరించవచ్చని తెలిపారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే టోల్ ఫ్రీ నంబర్లు 1912, 1800 425 155333, వాట్సాప్ 91333 31912 ద్వారా కూడా వినియోగదారులు సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

© 2025 Bharath Samachar